మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 20 జూలై 2024 పేజీలు 8

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణిక రెడ్డి 82 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల తహసీల్దార్ జయ రాములు సింగిల్ విండొ చైర్మన్ పుట్టి ఈదప్ప మండల ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యకలి హన్మంతు బాల్ రెడ్డి శరణ్ నాయక్ ఖాజ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు
# కృష్ణమ్మ పరుగులు



**ధరూర్ మేజర్ న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎగువ నుంచి 65 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుందని బిజెపి అధికారులు తెలిపారు దీనితో నెట్టెంపాడు పంపుల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు బీమా లిఫ్టు వన్ కు 1300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు బీమా లెఫ్ట్ 2 కు 750, ఎడమ కాలువకు 870, కుడికాలువకు 362, సమాంతర కాలువల ద్వారా 600, ఆవిరి రూపంలో 78, విద్యుత్ ఉపయోగానికి 33,2 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు నుంచి 37,905 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.202 టిఎంసీల నీరు నిల్వ ఉంది. ఆల్మట్టి ప్రాజెక్టు నుండి 65 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అలాగే ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుండి స్థానికంగా కురుస్తున్న వర్షాలతో 22 గేట్ల ఎత్తి దిగువకు 62 వేల క్యూసెక్కుల నీటిని వదులుచున్నారు.

## లంచం అడిగితే..
# నాకు మెసేజ్ చేయండి

- విద్యా, వైద్యం, సాగునీటికి ప్రాధాన్యత
- అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** వందలాది విద్యార్థి యువకుల ఆత్మబాలిధానాలను కళ్లారా చూసిన సోనియామ్మ చలించిపోయి ఆంధ్రలో రాజకీయంగా నష్టపోతామని తెలిసిన ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించి ఎన్నకల్లో పట్టం కట్టారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శుక్రవారం వీపనగండ్ల రైతువేదికలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.పదిసంవత్సరాలు బిఆర్ స్ చేతిలో రాష్ట్రం బందిఅయి కొందరికి మాత్రమే భోగలాపాలు అయిందని జూపల్లి అన్నారు. కాంగ్రెస్ ప్రజపాలనలో అవినీతికి తవులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి అన్నారు. అధికారులు ప్రజాసమస్యల పట్ల ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కారానికి కృషిచేయాలనీ సూచించారు. సమస్యల పరిస్కారం కోసం ప్రజల నుండి డబ్బులు ఆశించి ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యలపై అధికారులు పూర్వపరాలను పరిశీలించి అర్హులైన వారికి నిస్పాక్షపాతంగా న్యాయం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. విద్యుత్ కాంట్రాక్టర్ లు నిబంధనలకు లోబడి పనులను పూర్తిచేయాలన్నారు. విద్యుత్ అధికారులు

మిగతా 2లో

## జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది
# సమయపాలన పాటించాలి

- ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాధ్యతలను ఈనెల 4వ తేదీన స్వీకరించిన తర్వాత శుక్రవారం సాయంత్రం మొదటిసారి జడ్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 4వ తేదీన కలెక్టర్ ప్రత్యేక అధికారి బాధ్యతలు చేపట్టారు. ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోపాల్ నాయక్, కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో జడ్పి సీఈఓతో కలెక్టర్ సమావేశమయ్యారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, జిల్లా పరిషత్ పరిధిలోని అత్యవసరమైన పనులను పెండింగ్లో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్ లోని పలు శాఖల డివిజనల్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. కార్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు లేవని, త్రాగునీటి సమస్య తోపాటు, పారిశుద్ధ్య పనులు జరగటంలేదని పలువురు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యాలయ సముదాయంలోనే మెడికల్ కళాశాల విద్యార్థినిలు నివాస సముదాయంగా ఉంటున్నారని, విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యార్థినీలు భయాందోళనలకు గురవుతున్నారని కలెక్టర్కు పలువురు అధికారులు తెలిపారు. అందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలను పురపాలక సిబ్బంది ద్వారా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. విద్యుత్ ద్విపాలతో పాటు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోపాల్ నాయక్, పర్యవేక్షకులు యూసుఫ్, తదితరులు ఉన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**గండీడ్ మేజర్ న్యూస్:** ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం గండీడ్ తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్వికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ భూమి సమస్యలపై వచ్చిన రైతులను ఇబ్బంది పెట్టకుండా, పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రజా పాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చూడాలని ఎంపీడీవోకు సూచించారు. ఎస్బిఐ బ్యాంకును తనిఖీ చేసి రుణమాఫీ రైతుల జాబితా గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లంచం అడిగితే.. నాకు మెసేజ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతుల కోసం రైతులు. ప్రజల నుండి లంచం ఆశిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అధికారులు లంచం అడిగితే నేరుగా నాకు మెసేజ్ చేసి సమాచారం ఇవ్వాలని మంత్రి ప్రజలకు సూచించారు. బీమా. జూరాల ప్రాజెక్టుల పరిధిలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని జూపల్లి అధికారులకు సూచించారు. సమావేశంలో నీటి పారుదలశాఖ అధికారులు. విద్యుత్. పంచాయతీ రాజ్ శాఖ. విద్యుత్ అధికారులు. ఎంఆర్ఒ. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది. మండల స్థాయి నాయకులు.గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## డేంజర్ పరిధిలో చిరు వ్యాపారం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ కేంద్ర పరిధిలో మెడికొండ చౌరస్తా, గెస్ట్ హౌస్ ఎదురుగా మునిసిపాలిటీ సంబంధించిన మరియు వివిధ గ్రామాల రోడ్ల సంబంధించిన కాంట్రాక్టర్ తన స్వార్థ పూరితంగా డబ్బులకు కక్కుతి పడి తన కాంప్లెక్స్ ప్రక్కన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన మిగిలి ఉన్న కొద్ది పాటి స్థలంలో విద్యుత్ ప్రమాదం ఉన్న అది ఆయనకు ఏడి పటనట్టు చిన్న రేకుల షెడ్డు ను నిర్మించి బ్రతుకు దరువు కోసం ఉన్నవారికి కిరాయి ఇచ్చి తన జోకు నింపుకుంటున్న రోడ్డు కాంట్రాక్టర్,, కావున పై విద్యుత్ శాఖ అధికారులు అలా ప్రమాదంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం పక్కన రేకుల షెడ్డు ను తొలగించి ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని మరియు ఆ కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నంత విద్యుత్తు శాఖ అధికారులకు ప్రజలు కోరడమైనది,

## బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలిగా అశ్విని రాధ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వనపర్తి టౌన్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ నియామితుల య్యారు. శుక్రవారం జిల్లా బిజెపి అధ్యక్షుడు నారాయణ, వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాములు అశ్విని రాధకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, ఏ సీతారాములు, మాజీకౌన్సిలర్ సుమిత్రమ్మ, మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన ,లక్ష్మి, కవిత, సరోజ, అర్చన, పుష్ప, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, రాయల సాగర్ , పీఎం రాము, మహిళలు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ నూతన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా స్వరాజ్యలక్ష్మి

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా నూతన వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా స్వరాజ్యలక్ష్మి బదిలీ కావడం జరిగింది. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా సేవలందిస్తున్న డా కె సుధాకర్ లాల్‌ను శేరిలింగంపల్లి హైదరాబాద్ బదిలీ చేశారు.

## సమీక్ష సమావేశం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్, గ్రామీణ పారిశుధ్య పనులపై ఎంపీడీవో జానయ్య అధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామాలలో వన మహోత్సవం పూర్తి స్తాయిలో అమలు చేసి మొక్కలు నాటాలన్ని ఎంపీడీవో తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్ పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలన్నారు. తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సూచనలు, సలహాలు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, టీఎలు, సినియార్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ దేశ చరిత్రలో నిలిచిపోతుంది

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో నిలిచిపోతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పేర్కొన్నారు. మదనాపురం మండల కేంద్రం నుండి కొత్తకోట చౌరస్తా వరకు రైతు రుణమాఫీని హర్షిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో రైతులు, రైతు సంఘాల నాయకులు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లతో ర్యాలీని నిర్వహించి ఘనంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్?లో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీని రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని, ఆగస్ట్ 15 నాటికి రూ.2 లక్షల రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీని చేస్తామని ఆయన అన్నారు. రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అని ఆయన అన్నారు. 70 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలోనే గొప్ప విషయం అన్నారు. రుణమాఫీని ప్రారంభించిన జులై 18 రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో పదేండ్ల పాలనను పూర్తిచేసుకున్న మోదీ ప్రభుత్వం.. దేశంలో పెద్ద, పెద్ద కార్పొరేటర్లకు లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసింది కానీ ఏ ఒక్క రైతుకు రూపాయి రుణమాఫీ కూడా చేయలేదని, పైగా రైతులు అడిగిన కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా, వారి గొంతు నొక్కిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పదేండ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం.. రూ.28 వేల కోట్ల రుణమాఫీ చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులెత్తేశారని విమర్శించారు, తమ ప్రభుత్వం రుణమాఫీ ప్రారంభించడంతో మతిభ్రమించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, రైతులెవ్వరు ఆ దగుల్బాజీ మాటలు పట్టించుకోవద్దని తెలిపారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ పూర్తవ్వగానే త్వరలోనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో వేస్తామని, ఇప్పటికే ఉచిత బస్సు హామీ, రూ.500 లకు సిలిండర్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఆగస్టు నెల నుండి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ సేవలు అమోఘం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రెడ్ క్రాస్ సేవలు అమోఘం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు గత మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టిడి గుట్ట (45 వార్డు)లో ఇండ్లు కూలిపోయిన సంగతి మనకు తెలిసిందే అయితే బాధితులకు ఎమ్మెల్యే చేతులమీదుగా, ఇండియన్ రెడ్ క్రాస్ వారు అందించిన వంట పాత్రలు, ప్లేట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ అవసరమైన చోట ప్రత్యక్షం అవుతుంది అని, వారి సేవలకు విలువ కట్ట లేమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్. లయన్ నటరాజ్ , డాక్టర్ సామ్యూల్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సాయిబాబా , రాములు యాదవ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

### - కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు



**లింగాల,మేజర్ న్యూస్:** డిసిసి అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, అచ్చంపేట నియోజక వర్గంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడి శాసనసభ్యులుగా రెండవసారి గెలిచిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు త్వరలో జరగబోయే రాష్ట్రమంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు,మాజి సర్పంచ్ మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రాయవరం గ్రామంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ కు ప్రాణం పోసిన వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం న్యాయమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ప్రజా గొంతుకగా ప్రజాసమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో అచ్చంపేట చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో 49,346 ఓట్ల అత్యధిక మెజార్టీ సాధించడంతో పాటు ఈ ఎన్నికల్లోనే ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజార్టీ ఇదే కావడం వంశీకృష్ణ పనితనానికి,నిబద్ధత కు నిదర్శనమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గత 19 సంవత్సరాలుగా కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం జెడ్పీ చైర్మెన్ పదవికి ఆశ చూపిన నిస్వార్థంగా పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన నిజాయితీగా పనిచేస్తూ వచ్చారని గుర్తుచేశారు. వైద్యరంగంలో నిపుణుడైన డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తూనే అచ్చంపేట సర్కారీ దవఖానలో దరఖాస్తు చేసుకున్నవారికి గత కొన్ని రోజుల నుండి దశలవారీగా వివిధ శస్త్ర చికిత్సలు చేసి ప్రజా వైద్యుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న నల్లమల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇస్తే అచ్చంపేట ప్రాంతం అభివృద్ధితో పాటు సంక్షేమ రంగంలో ముందుంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ డిసిసి ప్రెసిడెంట్ గా ఉంటూ నాలుగు నియో జకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ కృషి ఎంతో దాగి ఉందని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూ మానవత అదృక్పథంతో వైద్యపరంగా సేవలు అందిస్తున్న డాక్టర్ వంశీకృష్ణకు నామినేటెడ్ పోస్టు కాకుండా మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వడం వల్ల వెనుకబడిన అచ్చంపేట నియోజకవర్గ తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ ఆధ్వర్యంలో ముస్లింల భారీ నిరసన

### - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు - మస్జిద్ పై దాడిచేసిన దుండగులను శిక్షించాలి




**పాలమూరు మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర కొల్హాపూర్ జిల్లా విశాల్ ఘర్ లో ముస్లింల ప్రార్ధన స్థలమైన మస్జిద్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు .జిల్లా కేంద్రంలో ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లింలు నిరసన చేపట్టారు. జుమా నమాజ్ అనంతరం వివిధ మజీద్ ల నుంచి వందలామంది ముస్లింలు స్థానిక తెలంగాణ చౌరస్తాకు చేరుకొని అక్కడ కొంతసేపు నిరసన చేపట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మోసిన్ ఖాన్, పలువురు ముస్లిం సంఘాల నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని విశాల్ ఘార్ లోగల మస్జిద్ పై కొంతమంది దుండగులు దాడి చేసి అక్కడి ముస్లిం నివాసితులపై తీవ్రంగా హింసించడం హేయమైన చర్య అన్నారు. దేశంలో రోజు రోజుకు ప్రార్ధనా స్థలాలపై, ముస్లింలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తూ అభద్రతాభావానికి గురిచేస్తున్నాయన్నారు. మస్జిద్, ముస్లింలపై దాడులు చేసిన దోషుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతికి రాసిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మోసీన్ ఖాన్, అబ్దుల్ హాదీ, అన్వర్ పాషా, ఇంతియాజ్ ఇసాక్, జాకీర్ అద్వకేట్, తఖీ హుస్సేన్, హాఫిజ్ ఇద్రీస్, ఖుద్దూస్ బేగ్ పాల్గొన్నారు.

# కేజీబీవీని సందర్శించిన మంత్రి జూపల్లి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల కేజీ బీవి పాఠశాలను శుక్రవారం అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు సందర్శించారు. కేజీబీవీ పాఠశాల సిబ్బంది మండల కేంద్రంలో మంత్రి పర్యటిస్తున్న విషయా న్ని తెలుసుకొని పాఠశాల సమస్యలను మంత్రి దృష్టికి తేవడం జరిగింది. స్పందించిన జూపల్లి పాఠశాలను సందర్శించి స్వయంగా సమస్యలను పరిశీలించి తన సొంత నిధులు 20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మొదటిసారి పాఠశాలకు వచ్చిన మంత్రి జూపల్లిని ఎస్ఓ అరుణ సిబ్బంది శాలువాతో సన్మానించడం జరిగింది. అంతకు ముందు విద్యార్థినిలతో మాట్లాడి మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థినిలు జూపల్లికి పూలబోకెను అందజేశారు. మంత్రి వెంట స్థానిక నాయకులు గంగిరెడ్డి. ఎత్తం కృష్ణయ్య.ఎస్. రవీందర్ రెడ్డి. గోపీ. నక్కవిష్ణు.కావలి మహేష్. బాలపిర్. డీజే శివ.తదితరులు పాల్గొన్నారు.

# ఆదిరాలలో కాంగ్రెస్ సంబరాలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని పెద్ద ఆది రాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో శనివారం సంబరాలు నిర్వ హించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో భాగంగా రైతులకు రుణమాఫీ, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సు ఫ్రీ పథకాల అమలు చేయడం హర్షించదగ్గ పరిణామం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బక్క పుల్లయ్య, ఉపేందర్ రెడ్డి, దానం హరిబాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగలి మల్లేష్, కొంగలి ఆంజనేయులు, కొంగల సత్తయ్య, కుమ్మరి శ్రీను, శివలింగం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఐఐటి సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉత్తరాఖండ్ రాష్ట్రం రూర్కి పట్టణంలో ఐఐటి (సివిల్ ఇంజినీరింగ్) లో సీటు సాధించిన విద్యార్థి కె.గోపాల్ ను శుక్రవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఘనంగా సన్మానించి, ప్రోత్సాహ కంగా రూ. 3వేలు అందజేశారు. విద్యార్థి గోపాల్ మాట్లాడు తూ కె.సి.ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుకులాల్లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం వల్ల నేను సీటు సాధించానని అందుకు కె.సి.ఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదవి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల సుబ్బు, అరుణ్ యాదవ్, చిట్యాల రాము, యుగంధర్ రెడ్డి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల రుణమాఫీ అర్హులైన రైతులకు వంద శాతం ఇవ్వడం జరిగింది

## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రెండు లక్షల రూపాయల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో లక్ష రూపాయల రుణమాఫీ అర్హత కలిగిన రైతులు 28684 మందికి గాను 165.45 కోట్ల రూపాయలు వచ్చాయని. అట్టి డబ్బులను వంద శాతం రైతులకు తమ అకౌంట్లో డబ్బులు జమచేయడం జరిగిందని శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల చివరి నాటికి 1,50,000 రూపాయలు వచ్చేనెల ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అందించనున్నట్లు తెలియజేశారు

# రైతును రాజును చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, ఈ నెల చివరికి 1,50,000 రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని, ఆగస్టులోగా 2 లక్షలు పూర్తిగా రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా రైతులు ఆనందంలో మునిగిపోయారని అన్నారు. రైతు రుణమాఫీ అమలు సందర్భంగా శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గంలోని రైతులతో పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుండి లింగాల నడు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ఎడ్ల బండి ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట పట్టణంలోనిరాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసినందుకు రైతుల ప్రజల పక్షాన గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో రైతుల పక్షాన ఉన్న తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం మాటకు కట్టుబడి ఉంటుందని రుజువు చేసుకున్నారని అన్నారు. రైతు బతుకుకు కొత్త మోతాం ఇస్తూ రైతు భరోసాతో అండగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు. రుణమాఫీతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీరాజనాలు పలుకుతూ వారి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్నారని, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సోదరులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తల్లునూర్ గ్రామంలో పీర్ల ఇనాం భూమి కబ్జా

## - ఇనాం భూమిని అమ్ముకున్నాడని గ్రామస్తుల ఆందోళన




కౌలు చేస్తున్న వ్యక్తి దగ్గర ఒప్పంద పత్రాన్ని తీసుకుంటున్న గ్రామస్తులు

**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని తల్లునూర్ గ్రామంలో గ్రామస్తులు శుక్రవారం గ్రామానికి చెందిన పీర్ల కొరకు ఇచ్చిన ఇనాం భూమిని కరీం అనే వ్యక్తి కబ్జా చేసుకుని అమ్ముకున్నాడని, గ్రామపంచాయతీ దగ్గర సమావేశం నిర్వహించరు. గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరి సమక్షంలో ఇనాం భూమి గ్రామస్తుల ఆధీనంలో ఉండాలని ఎవరికి కూడా అమ్ముకునే అధికారం లేదని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు చేపడతామన్ని మని తీర్మానించారు. అదేవిధంగా ఇనాం పొలంను కౌలుకు తీసుకు న్న పక్క గ్రామం పెద్దాపురంకు చెందిన బాలపీరును అనే వ్యక్తిని పిలిపించి గ్రామ ముస్లిం పండుగలకు కావాల్సిన ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని, లేదంటే నేటి నుండి పొలంలో అడుగు పెట్టొద్దని తీర్మానం చేశారు. కాకపోతే ఈ వర్ష కాలంలో విత్తనాలు వేశావు కనుక ఈసారి పంట పండించిన అనంతరం మళ్లీ పొలంలోకి రావద్దని అందరి సమక్షంలో తీర్మానించారు. దానికి రెండు రోజుల్లో 50 వేల రూపాయలు ఇస్తానని, లేదంటే పొలంలో అడుగు పెట్టనని తీర్మాణ పత్రం రాసి గ్రామస్తులకు బాల పీరు ఇవ్వడం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో గ్రామంలో పీర్ల పండుగ, మైబుసాలా పండుగ అదేవిధంగా మొల్లతనం చేస్తున్న బాలేషా, మదన్ షా ఇద్దరికీ వారి జీవనం కొనసాగించడానికి పీర్ల ఇనాం భూమిని దున్నుకొని గ్రామంలో పండుగలు నిర్వహించాలని అవి ఇవ్వడం జరిగింది. అ పండుగలు చేయలేనియెడల భూమిపై మీకు ఎలాంటి అధికారాలు ఉండవని మాట్లాడి 137 సర్వేనెంబర్ లో గల 13 ఎకరాల 36 గుంటల భూమిని వారి జీవనం కోసం ఇచ్చారు, మదన్షాకు వారసులు 9 మంది వారి భాగానికి వచ్చిన వంతుగా గత రెండు సంవత్సరాలు అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తు వారి భాగానికి వచ్చిన దాదాపు 7 ఎకరాల భూమిని దున్నుకొని వారి జీవనం కొనసాగిస్తున్నారు. కానీ బాలేషా వారసుడైన కరీం గ్రామం వదిలిపెట్టి. గ్రామం బయట వేరె గ్రామంలో జీవనముకొనసాగిస్తూ గ్రామంలో చేయవలసిన పండుగలు నిర్వహించకపోగా, అతని భాగానికి వచ్చిన ఏడు ఎకరాల భూమిలో కొంత భూమిని కౌలు కు ఇచ్చి మిగతా కొంత భూమిని గతంలో ఇతరులకు అమ్మాడని, వారుకూడా ఆ భూమిని వేరె వారికీ కౌలుకు ఇచ్చుకున్నారని, గ్రామస్తులు ఇతరభాగస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గతంలో గ్రామ ముస్లిం మసీదు కమిటీ సభ్యులు అ భూమిని ఎవరికి కౌలు కు ఇవ్వవద్దని అడ్డుకున్నందుకు గాని అందులోని ఆరుగురుపై కేసు వేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. మొల్లతనం ఉన్న వారు లేకనే పది రోజులు చేయవలసిన పీర్ల పండుగను ఆలస్యంగా మొదలుపెట్టి ఐదు రోజులే నిర్వహించారని ఇలా చేస్తే గ్రామానికి ఏదైనా అరిష్టం జరుగుతుందేమోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీర్ల కమిటీఅధ్యక్షుడు సుల్తాన్ మాట్లాడుతూ ఈ విషయం పై అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చామని, గ్రామస్తుల ఇష్టం మేరకే మొల్ల తనం చేసే వారికే భూమి దక్కే విధంగా చర్యలు చేపడతామని, అక్రమంగా ఇనాం భూములు అమ్ముకున్న వారిపై గ్రామంలో పంచనామ చేసి గ్రామసుల తీర్మానం మేరకు వారిపై చర్యలు చేపడతామని, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారని అన్నారు. పండుగలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురై చందాలు వేసుకొని పండుగలు నిర్వహిస్తున్నామని భూములు ఉంటే వాటిపై వచ్చే ఆదాయంతో గ్రామంలో పండుగలు ఘనంగా నిర్వహించుకోవచ్చు అని అన్నారు. గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షులు జలీల్ మాట్లాడుతూ భూమిని కౌలుకు ఇవ్వకుండా అడ్డుకున్నందుకు మా కమిటీ సభ్యులపై కేసులు వేసి వారిని ఇబ్బందుల పాలు చేశారని గ్రామస్తుల అభిప్రాయాన్ని గౌరవించి భూముల పరిరక్షణపై అధికారులు కూడా చర్యలు చేపట్టాలని కోరారు

# నైపుణ్యాలను మెరుగుపరచాలి - మండల విద్యాధికారి మంజులాదేవి





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలని మండల విద్యాధికారి మంజులాదేవి ఉపాధ్యాయులకు సూచించారు. జడ్చర్ల మండల పరిధిలోని కిష్టారం, నాగసాల, చౌటగడ్డ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన కిష్టంపల్లి పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను గమనించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాలు పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆంగ్లం, గణితం సబ్జెక్టులపై విద్యార్థుల నైపుణ్యాల మెరుగుపరచలని సూచించారు. నాగసాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు సావిత్రి రెండు రోజుల సెలవుల్లో ఉండడంతో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు అయిన సుమదేవిని అడిగి రిజిస్టర్లను పరిశీలించారు. చిన్నారుల్లో గణితం, ఆంగ్లం నైపుణ్యాలను పరిశీలించారు. అదేవిధంగా జడ్చర్ల మండల పరిధిలోని చౌటగడ్డ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రధాన ఉపాధ్యాయుడు నవీన్ సెలువులో ఉండడంతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడైన బి.ఎల్భాస్కర్‌ను అడిగి రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ సక్రమంగా అమలు అవుతుందా లేదా అనే విషయాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు సుమాదేవి, బిఎల్ భాస్కర్, ఉపాధ్యాయులు శేషశయనా రెడ్డి ఉన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బోయిన్ పల్లి గ్రామానికి మంజూరైన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని శుక్రవారం తహసిల్దార్ రాజు నాయక్ గ్రామ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో సబ్‌స్టేషన్ మంజూరు అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తున్న ట్లు వారు పేర్కొన్నారు ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంబిక గ్రామ కార్యదర్శి శ్రీను గ్రామస్తులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జయన్న తిరుమలాపురంలో ఫ్రైడే డ్రై డే



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం చేరిన తిరుమలాపురం గ్రామంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో పరిశుభ్రత ఉండటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు శుక్రవారం వనపర్తి జిల్లా ఏఎల్ఓటీ సందర్శించి బ్రీడింగ్ చక్కర్స్ ద్వారా స్ప్రే చేశారు ఈ సందర్భంగా ఏఎల్ఓటీం సభ్యులు గంధం రాజు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది వాటి నుండి వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ట్యాంకులలో కుండల్లో నీరు ఎక్కువ రోజులు నిలువ ఉంచకుండా పాత నీటిని తీసి కొత్త నీటిని చేర్చాలని తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి పుష్పలత సూపర్వైజర్ సుచిత్ర ఏఎల్‌వోటీం సభ్యులు రాజశేఖర్ రెడ్డిజ్ఞానేశ్వర్ గోవిందరాజుఏఎన్ఎంఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

## అడ్వకేట్‌లకు హెల్త్ కార్డుల వితరణ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా అడ్వకేట్ లకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన హైదర్ బాద్ బార్ కౌన్సిలర్స్ హెల్త్ కార్డులను తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ధన్వాడ మధుసూదన్ రావు శుక్రవారం జిల్లా కేంద్రానికి విచ్చేసి జిల్లా అడ్వకేట్ లకు హెల్త్ కార్డులను వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా బార్ కౌన్సిలర్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, నందు నామాజీ, భీంరెడ్డి, రఘువీర్ యాదవ్, కాళేశ్వర్, నర్సింలు, ఆకుల బాలప్ప, నారాయణ, డి. శివ్ రాజ్, విజయ శ్రీధర్, రవి తదితరలు ఇతర అడ్వకేట్లు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** సవాయిగూడెం గ్రామానికి చెందిన గువ్వల మధు నాయుడు మొహర్రం వేడుకలో పీరు ఎత్తి అకస్మాత్తుగా గుండె నొప్పి వచ్చి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుని భార్య, పిల్లలు, తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబా నికి అండగా ఉంటానని, ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మాణిక్యం,మహేశ్వర్ రెడ్డి, ధర్మ నాయక్, చిట్యాల రాము, శ్రీనివాసులు, తులసి రామకృష్ణ, కురుమయ్య, గువ్వల అంజి, నక్క రామకృష్ణ, శాంతయ్య, రాములు, జైపాల్ తదితరులు ఉన్నారు.

# రైతు బంధు నిధులు రుణమాఫీకి మళ్లింపు

- సగం సగం రుణమాఫీతో ఆర్భాటపు సంబరాలు
- మోసానికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ ఒకేసారి మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి రైతు భరోస ఎగ్గొట్టి కొంతమంది రైతులకు 6000వేల కోట్లతో ఒక లక్ష ఋణ మాఫీ చేయడం రైతులను మోసం చేయడమే అవుతుందని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 2లక్షల ఋణ మాఫీపై రైతాంగాన్ని మభ్యపెడుతుందని అన్నారు. 6వేల కోట్లతో ఋణ మాఫీ అవుతుందా అని వారు ప్రశ్నించారు. యాసంగి రైతుబంధులోనే రైతులకు 2వేల కోట్లు ఎగ్గొట్టి వానాకాలం రైతుబందు గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు ఎకరాకు రూ.7500 చొప్పున రూ.10వేల కోట్లు ఎగ్గొట్టారని అన్నారు. కోటి 73లక్షల మహిళలకు రూ. 2500 చొప్పున ఈ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధుకు కూడా ఈ ప్రభుత్వం తిలోకాలు ఇచ్చిందని వారు ఇచ్చిన మాట ప్రకారం ఒకే సమయములో ర్రైతుబంధు, ఋణ మాఫీ,రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు నెలకు రెండు వేల చొప్పున, నిరుద్యోగులకు రూ.4వేల చొప్పున, భూమి లేని కౌలు రైతులకు రూ.15 వేల చొప్పున రూ. 6240 కోట్లు ఇవ్వాలని, వరిధాన్యంపై రూ.6500 కోట్ల బోనస్ అన్ని ఎగ్గొట్టి కేవలం రూ.6వేల కోట్లతో ఒక లక్ష ఋణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ వాసుదేవా రెడ్డి, గంధం పరంజ్యోతి, స్టార్ రహీమ్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల, అవినీతి అధికారిని మళ్ళీ మన జిల్లాకు రానివ్వకండి

### - ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బృందం - ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా అధికారిగా ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు అనేక అక్రమాలకు అరాచకాలకు, అవినీతికి కేంద్ర బిందువుగా మారి ఉన్నారని, అయన మళ్ళీ జిల్లాకు వచ్చేందుకు శాఖ పరంగా రాష్ట్రస్థాయిలోనే పైరవు నేర్పుతున్నారని ఆయన రావడం వల్ల మన జిల్లాకి చెడ్డ పేరు వస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వాకిటి మహేష్, అద్వర్యంలో నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవనంలో వినతిపత్రం అందజేశారు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ పరిధిలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లక్షల రూపాయలకు అర్హత లేని వారికి అమ్మేసుకున్నాడని, అవినీతికి చిరునామగా మారిపోయారని తెలిపారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా చాలా ఉద్యోగాల నియమకం చేయడమం జరిగిందని , కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్స్ ఉద్యోగలు స్థానికులకు ఇవ్వలని జి.ఓ ఉండాగా అది పక్కన పెట్టి ఇతర జిల్లా వారికి ఉద్యోగాలు ఇవ్వడం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టిచుకోలేదని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన పని చేస్తున్న సమయంలో బాలల సంరక్షణ జిల్లా అధికారి కుసుమలత అనే వ్యక్తి పిజి ఎగ్జామ్స్ రాస్తున్న సమయంలో మరోపక్క విధులకు హాజరవుతున్నట్లు అటెండెన్స్ వేసి వేతనాలను అందించారని ఈ విషయం అప్పట్లో పత్రికలలో వచ్చి తీవ్ర దుమారం రేగిందని ఎమ్మెల్యేకు తెలిపారు అదేవిధంగా డిపార్ట్మెంట్లో ఓ మహిళను లోబర్చుకొని జిల్లాకే చెడ్డ పేరు తెచ్చిన వైనం పత్రిక కథనలో గతంలో పుంకాను పుంకాలుగా వార్తలు వచ్చాయని తెలిపారు . వార్తల్లో వచ్చిన విషయాలన్నీ ఆయా పేపర్ క్లిప్పులను ఎమ్మెల్యే చూయించారు. తమరు ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడ తమరికి సమాచారం ఇవ్వకుండా అప్పటి కలెక్టర్ సహకారంతో నారాయణపేట సిడిపిఓ కార్యాలయంకు ,జిల్లా బాలల గృహల నూతన భవనాలు ప్రారంబించారని, తన ఇంట్లో పని చేసే వంట మనిషికి జిల్లా కార్యాలయంలో అంటెండర్ జాబ్ ఇచ్చారు ఎలాంటి అధారాలు లేకుండా నెలకు 18000/- జీతం అందించారని, అలాంటి అధికారి మళ్ళీ జిల్లాకు వచ్చేందుకు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని తమరు పరిశీలించి అక్రమాల అవినీతి అధికారి వేణుగోపాల్ రావును జిల్లాకు రాకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు

## ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి

- పాఠశాల సమయం కంటే 10 నిమిషాల ముందే చేరుకోవాలి
- కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ.వెంకట నరసింహారెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణం లోని ఏనుగొండ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించినారు. ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఉపాధ్యాయులు అందరూ కూడా పాఠశాల సమయం కంటే కనీసం 10 నిమిషాల ముందే పాఠశాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా తరగతుల నిర్వహణను చేపట్టాలని సూచించారు. అందరూ విద్యార్థులు ప్రార్థన సమయానికంటే ముందే పాఠశాలకు చేరుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపినారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించినారు. విద్యార్థులందరికీ అన్నీ పాఠ్య పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు అందేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నేడు జరగనున్న తల్లిదండ్రుల సమావేశాన్ని చక్కగా నిర్వహించి సమాజ భాగస్వామ్యాన్ని పాఠశాలకు ఆహ్వానించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనము పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన శుచీకరమైన మధ్యాహ్న భోజనం అందించాలని, భోజన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా వంట ఏజెన్సీ వారికి సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పాఠశాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల ను పరిశీలించారు. తదుపరి జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న డీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ శ్రీమతి వెంకట నరసమ్మ ,సి ఎం ఓ బాలు యాదవ్ బైకాని, ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హర్షనీయం - డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి కొద్ది కాలంలోనే రైతుల పట్ల చిత్తశుద్ధితో రైతులను రైతు రుణమాఫీకి పూనుకోవడం హర్షనీయం అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అనధికాలంలో మాట నిలబెట్టుకోవడం రైతు రుణమాఫీ చేయడం అర్హనీయం. అలాగే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ దళిత బంధు ను దళితులందరికీ ఇవ్వాలని కోరారు. పక్క ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సాయం ఆరు లక్షలు అందించాలని, స్థలాలు లేని వారికి పక్కా స్థలాలు ఇవ్వాలని, భూమిలేని దళితులకు భూమి పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు ఇస్తామన్న 2500 నగదు ఇవ్వాలని, సిలిండర్ గ్యాస్ సబ్సిడీ అందరికీ పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తక్షణమే రైతు భరోసాను కూడా అమలు చేయాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ అందరికి వర్తింపచేయాలని అలాగే అటవీ భూములు సాగు చేసుకుంటున్నా గిరిజన చెంచులకు రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు వితంతులు వికలాంగులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపడానికి కరాటే ఎంతో ముఖ్యం



**మక్తల్ మేజర్ న్యూస్** విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపడానికి కరాటే ఎంతో ముఖ్యమని కేరళ పాఠశాల డైరెక్టర్ మీరా అన్నారు. శుక్రవారం కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్‌ఉమర్ ఆధ్వర్యంలో పాఠశాలలో కరాటే తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీరా మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలపై అమ్మాయిల పైన జరుగుతున్నటువంటి అఘాయిత్యాలను కాపాడడానికి విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపడానికి కరాటే తరగతులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే స్టైల్ చీఫ్ సలాం బిన్ ఉమర్, కరాటే చీఫ్ ఎగ్జామిన ర్ సి. అమ్రేష్, వైస్ ప్రెసిడెంట్ కె అంజన్ ప్రసాద్, కరాటే మాస్టర్ మొహమ్మద్ సలీం, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న టూరిజం శాఖ ఎండి



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గురువారం రోజు టూరిజం శాఖ ఎండి కె రమేష్ నాయుడు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఇవ్వ ఇప్పుడు అందరు కుమార్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. అనంతరం అల్లంపూర్ లోని 23 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనం ఆయన పరిశీలిం చారు. ఆలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం నుండి అభివృద్ధి చేసుకోనుటకై తగిన నిధులను మంజూరు చేయడం జరుగుతుందని టూరిజం శాఖ ఎండి తెలిపారు. టూరిజం శాఖ డీఈ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పులికల్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం



**ఐజ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పులికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవాన్ని నిర్వ హించారు తమవంతు భాధ్య తగా పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులతో కలసి విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంను ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకొని మొక్కలు నాటాలని అన్నారు. అప్పుడే రాబోయే తరానికి మంచి గాలి వాతావరణం, రైతులకు మేలు జరిగి మంచి పంటలు పండుతాయి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపారాణి ఉపాధ్యాయులు అరుణ, సుమలత, బషీర్, రామాంజనేయులు, యాకోబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు మెగా కార్డియాక్ క్యాంప్

### - సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నేడు శనివారం కేర్ ఆస్పత్రి బృందం చే మెగా కార్డియాలజీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బీపీ, షుగర్, ఈసీటిఉదే వైటల్ చెకప్ సేవలు అందుబాటు లో ఉంటాయని, ఆర్థోపెడిక్,న్యూరాలజీ, కార్డియాలజీ, సమస్యలు ఉన్న నియోజకవ ర్గంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## హెూమ యాగాలతో సుభిక్షం, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

### - ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శ్రీ కృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెూమా యాగలతో సుభిక్షం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం చండీ హెూమం కార్యక్రమంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సంపూర్ణ ఆరోగ్య%శీ% సుఖసంతోషాలతో జీవించేందుకు చేపట్టిన అయుత చండీ యాగం దిగ్విజయంగా పూర్తి చేసుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. హెూమ యోగాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు అన్ని రకాల దోషాలు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఈ నెల 7 నుండి ప్రారంభమై 15 రోజులపాటు అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేయడం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దోషాలు తొలగిపోయేందుకు వివాహాలు జరగని వారికి సంతానం కలగని వారికోసం ప్రత్యేకంగా యాగం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అండదండలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోకండి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలోని షాదీ ముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరు కోసం దళారులను నమ్మి మోసపోకూడదని, ఎక్కడ ఎలాంటి పైరవీ లేకుండా నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల లాగా షాది ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఇంటి వద్దకే చెక్కులను తీసుకు వచ్చి అందజేస్తారని ఆయన అన్నారు. వనపర్తి పట్టణానికి సంబంధించి 119 సీఎంఆర్ఎఫ్, వనపర్తి మండలానికి సంబంధించి 69 సీఎంఆర్ఎఫ్, వనపర్తికి 38 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకు పాటుపడాలి -హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆర్మీ ఆఫీసర్లుగా ఎంపికై ఉన్నతమైన దేశభక్తులుగా రాణిస్తూ నిరంతరం దేశ రక్షణకు పాటుపడాలని హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్ అన్నారు. జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి 37 కంపెనీని హైదరాబాద్ గ్రూప్ కమాండ్ కల్నల్ అనిల్ కుమార్, 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్.కె.సింగ్ సిబ్బందితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఎన్‌సిసి క్యాడేట్స్ నుండి గాడ్ ఆఫ్ హానర్ ను స్వీకరించారు. అనంతరం వారు ఎన్‌సిసి శిక్షణా రికార్డులను, కార్యకలాపాల డైరీని, ఇతర రికార్డులను పరిశీలించారు. శిక్షణ కార్యకలాపాల గురించి ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ యాదయ్య వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్ ఎన్ సి సి క్యాడెట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల 1963 సంవత్సరంలో స్థాపించబడినప్పటి నుండే ఎన్ సి సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు ఎంతోమంది ఎన్ సి సి విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారని అన్నారు. కల్నల్ ఎస్.కె.సింగ్ మాట్లాడుతూ ఉత్తమమైన పౌర సమాజాన్ని నిర్మించడంలో ఎన్ సి సి విద్యార్థులు కీలక పాత్ర వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ, ఎన్ సి సి క్యాడేట్స్ పాల్గొన్నారు.

## బాల బ్రహ్మేశ్వర ఆలయంలో టెండర్ల పరిశీలన



**అలంపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము నందు శుక్రవారం నిర్వహించిన వివిధ సీల్డ్ టెండర్ల నందు 1) సప్లయర్స్ సామాగ్రి సరఫరా చేయుటకు వేసిన టెండర్లను దేవాదాయ సహాయ కమిషనర్ ధర్మాదాయ శాఖ మహబూబ్నగర్ వారి సమక్షంలో టెండర్ల ప్రక్రియను పరిశీలించారు. తక్కువ ధరకు వేసిన టెండర్లను పరిశీలించారు. 1). సప్లయర్స్ సామాగ్రి సరఫరా చేయుటకు శ్రీ వై నరసింహా రెడ్డి ,2) ప్రింటింగ్ కు సంబంధించి శ్రీ శాంతి ఆఫ్ సెట్ ప్రింటర్స్ మహబూబ్ నగర్ లడ్డు, పులిహెూర కవర్లు, క్యారీ బ్యాగ్స్ సరఫరా చేయుటకు ప్రైమ్ ప్లాస్టిక్స్, హైదరాబాద్ సెక్యూరిటీ, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని సరఫరా చేయుటకు వి.యస్.యస్. సెక్యూరిటీ సర్వీసెస్, భూపాల్ పల్లి తక్కువ కోటేషన్ వేసి ఈ టెండర్లను దక్కించుకున్నారు. దేవస్థానమునకు అవసరమైన కిరాణా సామాగ్రి సరఫరా చేయుటకు నిర్వహించిన ఈ ప్రోక్యూర్ మెంట్ టెండరు నందు అక్షయ్ అగ్రిటెక్, హైదరాబాద్ తక్కువ కోటేషన్ వేసి ఈ టెండరు దక్కించుకున్నారు. పై తెలిపిన విధంగా టెండరు దక్కించుకున్న వారు ఒక సంవత్సరం పాటు అనగా తేదీ: 01.10.2024 నుండి 30.09.2025 వరకు పై తెలిపిన సామాగ్రిని సరఫరా చేయవలసి యుండును. ఈ టెండరు శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ – ధర్మాదాయ శాఖ, మహబూబ్ నగర్ జిల్లా పర్యవేక్షణలో, కార్యనిర్వాహణాధికారి సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొంచి వున్న సైబర్ కేటుగాళ్ల ప్రమాదం



**మరికల్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ ఆయన సందర్భంగా రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఇదే అదునుగా భావించి సైబర్ కేటుగాళ్లు రైతుల అకౌంట్లను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని ప్రతి రైతు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాబట్టి మీకు ఏదైనా వాట్సప్ ద్వారా గుర్తు తెలియని మెసేజ్లు వచ్చిన, ఓటీపీలు వచ్చిన ఎవరితో పంచుకోకుండా ఉండగలరు. ఏదైనా సైబర్ బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేయండని ఎస్ఐ మురళి తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**మదనాపురం, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు,పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని డీఎస్పీ రత్నం పేర్కొన్నారు. శుక్రవారం మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా ఏదైనా నేరానికి గురయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ, లేదా www.cyber-crime.gov.in లో రిపోర్ట్ చేయాలని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ డీఎస్పీ రత్నం , మదనాపూర్ పీఎస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి , సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సైబర్ నేరస్థుల వలలో పడొద్దు: ఎస్సై విక్రమ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదనుగా తీసుకొని సైబర్ నేరస్థులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగోలతో వాట్సాప్‌లో బ్లూకలర్‌లో కొన్ని మోస పూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు. అటువంటి వారి పట్ల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని నవాబ్ పేట మండల ప్రజలకు స్థానిక ఎస్సై విక్రమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురి అయితే ఎప్పుడైనా వెంటనే 1930కి కాల్‌లో వెబ్సైట్ ద్వారా రిపోర్ట్ చేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత ఎంత త్వరగా పై నెంబర్‌కి కాల్ చేసి రిపోర్టు చేస్తే అంత త్వరగా డబ్బులు సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుందని ఎస్సై విక్రమ్ తెలిపారు

## ఇంట్లో వేండి బంగారు నగదు చోరీ

**నవాబ్ పేట మేజర్ న్యూస్..** ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం విరగ్గొట్టి వెండి బంగారు నగదు చోరీ జరిగిన సంఘటన మండల పరిధిలోని చాకలి పల్లి గ్రామానికి సమీపంలో ఉన్న నాగమ్మ గడ్డ తాండాలో చోటు చేసుకుంది. నాగమ్మగడ్డ తాండా కు చెందిన సబావట్ రాజు బతుకుదెరువు కోసం ముంబై కి తన ఇద్దరు కొడుకులతో వెళ్ళగా అతని భార్య ఇంట్లో ఉంటూ ఈనెల 17వ తేదీన ముంబై కి వస్తానని బయలుదేరిన విషయం గమనించిన దొంగలు ఇంటికి తాళం వేసింది చూసి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారని రాజు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సంఘటనప్ తమకు న్యాయం చేయాలని రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సంఘటనపై ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతు రుణమాఫీ సంబరాలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణమాఫీ హామీని నెరవేర్చే భాగంలో ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీని చేయడం జరిగింది. దీంట్లో భాగంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల సంబరాలను నిర్వహించాలని మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసిందని పిసిసి జనరల్ సెక్రెటరీ వినోద్ కుమార్ అన్నారు. ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాదని మాట్లాడుతూ ఈ రుణమాఫీ పథకం అమలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలలో మూడు రోజుల సంబరాలను కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో హామీలో భాగంగా దిగ్విజంగా అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ నాయకులు మలుగు నరసింహారెడ్డి మహేందర్ శ్రీనివాస్ యాదవ్లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్ పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా వర్కర్ల డిమాండ్ చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇంటి వద్దకు ఆశా వర్కర్లు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత నాయకురాలు సైదమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం గత ప్రభుత్వము 15 రోజుల సమ్మె హామీలు ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,8 స్థానిక ఎమ్మెల్యే కి ఆశా వర్కర్లు వినతిపత్రంఅందజేశామన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను 18,000 ఫిక్స్ వేతనం గా నిర్ణయించాలని. ఆశాలకు గత గత 20 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీసు నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని, నిబంధనను ఎత్తివేయాలని వారు కోరారు. గతంలో ఇచ్చినట్టుగానే ఆశా వర్కర్ల వేతనాలు ప్రతినెల ఐదో తారీకు లోపు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇస్తున్న పారితోషికంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులతో వేతనం కూడిన ప్రభుత్వం ఇవ్వాలని, ఆరు నెలలతో కూడిన మెడికల్ సెలవులు కూడా ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కారం చేయకపోతే చలో హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ లీల మణెమ్మ,లక్ష్మి, నిర్మల, కల్పన, సుజాత, అలివేల,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా రైతన్నల రుణమాఫీ సంబరాలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** నవాబ్ పేట మండల పరిధిలోని ఊరూరా రైతన్నల రుణమాఫీ సంబరాలు జరుపుకుంటున్నారు. రుణాలను మాఫీ చేస్తామని సమయం దాటవేసిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫా రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి రైతులు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి జహీర్, మత్స్యకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల రాజేష్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి ఎస్టీ సెల్ కన్వీనర్ నీల్య నాయక్ నవాజ్ రెడ్డి మండల ఇంచార్జి హజహర్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి పుట్టి ఆంజనేయులు ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ అంబదాస్ నాయక్ నర్సింహులు యువత నాయకులు చిర్ప సత్య నారాయణ శివ కుమార్ బంక ఆంజనేయులు దేవని ఆనంద్ సల్లూభాయ్ రవిందర్ రెడ్డి తులసి రాం నాయక్ సంతోష్ చందు సుధాకర్ రెడ్డి నరేష్ ప్రేమ్ కుమార్ గోపాల్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** వనపర్తి మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు శుక్రవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీతో నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని,ఆగస్టు 15 వరకు పూర్తిగా రూ. 2లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ఇచ్చిన మాటను విశ్వసించి, మాట ప్రకారం రూ. 1లక్ష రైతు రుణ మాఫీ పథకం ద్వారా మీ ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. వ్యవసాయం లాభసాటిగా సాగాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గోపాల్, ఉప సర్పంచ్ ఆవుల చంద్రశేఖర్, మండల నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యమ దుగ్గి, గణేష్, వెంకటేష్, వివిధ గ్రామాల రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** వివిధ గ్రామాల లబ్ధిదారులకు శ్రీరంగాపూర్ మండలతాసిల్దార్ మురళిదర్ గౌడ్ అధ్యక్షతన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు అందచేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల తహసీల్దార్ మురళిదర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు వహిద్, అంకె వెంకటయ్య నాయుడు, నరేందర్ రెడ్డి ,కంబాలాపూర్ గ్రామ కన్వీనర్ మల్లేష్ , శేరుపల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్,పట్టణ మైనారిటీ అధ్యక్షులు నవీద్ ,మరియు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగదు రహిత చెల్లింపుపై అవగాహన కార్యక్రమం




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ అటానమస్ కళాశాల యందు వాణిజ్య శాస్త్ర విభాగం మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి సి ఆర్ పి సి వారి సమన్వయంతో ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఈ- బాట్ నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ విజయకుమార్ అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు విద్యార్థులకు ఆన్లైన్ వ్యవహారాలు జరిపేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలు యూపీఐ ఎలా ఉపయోగించాలి, కొత్తగా వచ్చే తెలియని ఫోన్ నంబర్స్ యొక్క కాల్స్ ను మెయిల్స్ ను స్పందించవద్దన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లీడ్ బ్యాంకు మేనేజర్ కలవ భాస్కర్ మాట్లాడుతూ, సాంఘిక ప్రసార మాధ్యమంలో ఎలాంటి ఫోటోలను పోస్ట్ చేయవద్దు వీడియో కాల్స్ ను లింక్స్ ను క్యూఆర్ కోడ్లను ఓపెన్ చేయవద్దు అనే విషయాలను మరియు సైబర్ క్రైమ్ జరిగినప్పుడు 1930 అనె నెంబర్ కి రెండు నుండి మూడు రోజుల లోపల ఫిర్యాదు చేయాలి చేయాలి కొత్తగా వచ్చే పార్సెల్ ను స్వీకరించొద్దు అనే విషయాలపై అవగాహన కలిగించారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఫైనాన్షియల్ డ్రెస్ కౌన్సిల్ సెక్రటరీ బాబురావు మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికలు సైబర్ భద్రతా విషయాలను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లో సీనియర్ అసిస్టెంట్ ఎస్సే రెహమాన్, అసిస్టెంట్ వై హర్షవర్ధన్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి నాగలక్ష్మి, వాసంతి, విశాల ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ కాలనీలో అమ్మమాట-అంగన్ వాడి బాట



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో శుక్రవారం మొనప్పగుట్ట-3, క్రిస్టియన్ కాలనీ టీచర్లు అమ్మమాట, అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ అంగన్ వాడి పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్ వాడి టీచర్లు మాట్లాడుతూ, రెండేళ్లు నిండిన పిల్లలకు ప్రతి ఒక్కరూ ప్రైవేట్ స్కూళ్లకు కాకుండా అంగన్ వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రెండేళ్లు నిండిన చిన్నారులకు అంగన్ వాడి కేంద్రాలకు పంపాలని తద్వారా వారికి పౌష్టికాహారంతోపాటు మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ దేవమ్మ, ఆర్ పి దివ్య, అంగన్ వాడి టీచర్లు పద్మ, చంద్రకళ, కళారంజని, సువర్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాలు గత కొన్ని రోజుల నుండి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అతిగా మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు కల్వకుర్తి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కావ్య ఒకరికి మూడు రోజులు, ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఎస్సై మాధవరెడ్డి ప్రజలకు సూచించారు.

## మృతురాలి కుటుంబానికి జీవీకే ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడియాల గ్రామానికి చెందిన ఎడ్ల కాడి నర్సమ్మ 45 గుండెపోటుతో గురువారం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి మృతదేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు అనంతరం అంత్రక్రియలకు 5000 రూపాయలని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లయ్య జనార్ధన్ రషీరుద్దీన్ బస్వరాజ్ రమేష్ చెన్నయ్య రామాచారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మున్ననుర్ ఘాట్లో బస్సు బైక్ ఢీకొని పెను ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకులు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్/మన్ననూర్:–** ద్విచక్ర వాహనం పై వెళ్తున్న యువకులు అదుపుతప్పి బస్సును ఢీకొట్టడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం నిరంజన్ షావలి దర్గా సమీపంలో చోటు చేసుకున్నది. యువకుల బంధువుల సమాచారం మేరకు పదర మండలం పెట్రాల్ చేను పెంటకు చెందిన సానియల్,విజ్ఞేష్, ఆనంద్ అనే యువకులు ద్విచక్ర వాహనంపై బస్సు పాస్ రెన్యూవల్ కోసం అచ్చంపేటకు వెళుతున్నారని అన్నారు. అంతలోనే మన్ననూర్ గ్రామం నిరంజన్ షావలి దర్గా సమీపాన ఉన్న మలుపు దగ్గర అచ్చంపేట వైపు వెళుతున్న టీఎస్31–జి9468 నెంబర్ గల ద్విచక్ర వాహనం అచ్చంపేట డిపోకు చెందిన టీఎస్31–జెడ్0004 నెంబర్ గల బస్సు శ్రీశైలం కు వెళుతుండగా ఈ సంఘటన జరిగిందని బైకు అదుపు తప్పి బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. యువకులు బైకును విడిచిపెట్టి పక్కకు పడడంతో పెను ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. గాయపడిన యువకులను మెరుగైన చికిత్స కోసం మన్ననూర్ గ్రామంలోని ఆసుపత్రికి తరలించారని తెలియజేశారు.

## బాధితుడికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కడ్తాల్ వెంకటయ్య అనే యువకుడు అనారోగ్యం తో బాధపడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు ఆశాదీప్ రెడ్డి సమకూర్చిన 30వేల రూపాయలను గ్రామ నాయకులు వెంకటయ్య కు అందజేశారు. పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, నిజాముద్దీన్, జంగయ్య గౌడ్, అనిల్ కుమార్, జలాల్, శశి రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండు, రవి, మేకల స్వామి, శ్రీశైలం, గౌస్, బాలకృష్ణ, శీను, శ్రీకాంత్ గౌడ్, రామకృష్ణ, మల్ రెడ్డి ఉన్నారు.

## వంట గ్యాస్ లీకై ముగ్గురికి గాయాలైన సంఘటనపై కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామంలో ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై ముగ్గురికి గాయాలైన సంఘటనలో సోడే సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన వెంకటయ్య చిట్టెమ్మ లు నివాసం ఉంటున్నారు అయితే ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్కు రెగ్యులేటర్ సరిగా లేదని సరి చేయాలని గ్యాస్ సిలిండర్ కంపెనీ అబ్బాయిని కోరారు అయితే ఆ కంపెనీ సిలిండర్ మాది కాదని సిలిండర్ అబ్బాయి శంకర్ తెలిపారు ఒకసారి సరి చేయాలని అడగడంతో ఇంట్లో శంకర్ సిలిండర్ రెగ్యులేటర్ సరిచేశాడు అయితే అప్పటికే సిలిండర్ లీకై గ్యాస్ ఇంట్లో వ్యాపించి ఉన్నది ఈ విషయం తెలియని సోడా వెంకటయ్య గ్యాస్ పోయి వెలిగించడంతో మంటలు వచ్చాయి దీంతో ముగ్గురికి గాయాలయ్యాయని సోడే వెంకటయ్య తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## బదిలీపై వెళ్లిన గురుకుల ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని సంగంబండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న మాధవి ఇటీవల జరిగిన బదిలీ ప్రక్రియలో కొత్తకోటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీక్కోలు పలికారు. గత ఆరేళ్లుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా మాధవి అందించిన సేవలను ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, సుధాకర్ రెడ్డి, ప్రియాంక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



**మద్దూరు మేజర్‌న్యూస్:** పదోన్నతులు పొంది,బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులను శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రములోని బాలుర ఉన్నత పాఠశాల లో పని చేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలు, మెమెంటోలతో సన్మానించారు. పాఠశాలలో తాము చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థినీ లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మక్తల్ సిఐ. చంద్రశేఖర్



**మక్తల్ మేజర్ న్యూస్** భారీ వర్షాల కురుస్తున్న దృష్ట్యా మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సిఐ చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ... ప్రజలు మక్తల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు ల సహాయం పొందాలన్నారు. ముఖ్యంగా కృష్ణ నది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, నదిలోకి సెల్ఫీ ఫోటోలకు, ఈత కొట్టడానికి వెళ్ళరాదని తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని సిఐ తెలిపారు.ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు అని సిఐ అన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :**పట్టణంలోని 26వ వార్డులో వార్డ్ టీచర్స్ కాలనీ లోని సమస్యలు పరిష్కరించాలని నాయకులు విజయ్ కుమార్ అధ్యక్షతన కాలనీ సమస్యల పై మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిసి రోడ్ల మరమ్మత్తులు, వీధి కుక్కల స్వైర విహారం, గతంలో కాలనీలో వేసిన సిసి రోడ్లు అక్కడక్కడ గుంతలు పడి పూర్తిగా పాడైపోయాయని, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడి పాడైపోతున్నాయని వారు తెలిపారు. 2 వారాల్లో సీసీ రోడ్ల మరమ్మతులను పూర్తి చేయని ఎడల కాలనీ వాసులే చందాలు వేసుకొని పూర్తి చేసుకుంటామని కాలనీవాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు బీ. శ్రీశైలం , 28 వ వార్డు కౌన్సిలర్ గోపాల్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, కిసాన్ మోర్చా నాయకులు జ్ఞానేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ చారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాదులోని సచివాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మొక్క అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు.

## సమన్వయంతో కలిసి పని చేద్దాం... శాంతి భద్రతలను కాపాడుదాం - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీగా మీరు, నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేను సమన్వయంతో కలిసి పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడదామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్పి గిరిధర్ తో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే మేఘారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో "లా అండ్ ఆర్డర్" పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని , ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ గిరిధర్ ను శాలువాతో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగల్ విండో అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది



**వంగూరు మేజర్‌న్యూస్.** కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పాండురంగారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని మిట్ట సదగోడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రెండు లక్షల రుణమాఫీని ఎంతో సాహసోపేతంగా సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో అమలు చేయడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొదటిసారి ఏర్పడ్డాక ఇచ్చిన వాగ్దానం ప్రకారం రుణమాఫీని విడతలవారీగా అమలు చేయడంతో బ్యాంకు మిత్తిలకే సరిపోయిందని విమర్శించారు. రెండవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీని అమలు చేయడంలో పూర్తి విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది అన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయపరంగా రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి అంజనేయులు రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** మండల పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన లచ్చునాయక్ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధమైంది ఈ ఘటన జరిగిన సమయంలో ఎవరికి ఏ ప్రమాదమూ జరుగ లేదు అని ఇంట్లో విలువైన వస్తువులు భారీగా కాలిపోయాయి అని అన్నారు.లక్ష రూపాయల కు పైగా ఆస్తి నష్టం జరిగింది వారికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

## రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..?



**మక్తల్ మేజర్ న్యూస్ :** దాసర్ దొడ్డి గ్రామానికి బీటీ రోడ్డు లేక ఆ గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు వర్షాకాలం వచ్చిందంటే చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి ప్రయాణించాలంటేనే గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎమర్జెన్సీలో హాస్పిటల్స్‌కు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా దాసర్ దొడ్డికి బిటి రోడ్డు మాత్రం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చొరవ తీసుకొని వేయడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆర్అండ్‌బి రోడ్డుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే అధికారులు చొరవ తీసుకొని మాగ్రామానికిబీటురోడ్డు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమము

**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలోపట్టణ, కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డైల్ యువర్ డియంకార్యక్రమము నిర్వహిస్తునట్లు. నారాయపేట బస్‌డిపో మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ అవకాశమును ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని 7382826293 నెంబర్‌కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు, సూచనలను తెలియజేయలని పేట ఆర్టిసి బస్సు డిపో మేనేజర్ కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖి చేసిన జిల్లా కలెక్టర్ బి.సంతోష్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సంతోష్ ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ ఎం శివకుమార్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందుతున్న ఆరోగ్య సేవలు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాలు అనుగుణంగా వచ్చే వ్యాధులపై శ్రద్ధ వహించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రి ఆవరణలోని అన్ని గదులను పరిశీలించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ లాబరేటరీ సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగి చికిత్సలకు అందిస్తున్న మందుల వివరాలను అడిగారు. గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్య కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఉద్యోగాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మత్స్య కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు సైతం ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి సూచించారు. శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలో గల మత్స్య కళాశాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి సందర్శించారు. కళాశాల అధ్యాపకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య డంపింగ్ యార్డ్, విద్యార్థులకు రాకపోకలకు సంబంధించి బస్‌స్టాప్, కళాశాలకు రహదారి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించాలని అధ్యాపకులు ఎమ్మెల్యేను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కళాశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంకు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన చేపలు పెంపకం పాండ్స్‌ను ఆయన సందర్శించి చేపల పెంపకం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్, రాజశేఖర్, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం.. అమలు చేశాం..

### - రుణమాఫీ గూర్చి మాట్లాడే హక్కు బిఆర్‌స్‌కు లేదు
### - అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సంగినేనిపల్లి గ్రామంలో వర్షంలో పర్యటిస్తున్న మంత్రి



గ్రామస్థులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీని ప్రజా ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర అబ్కారి %డ% సాంస్కృతిక పురావాస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో జూపల్లి పర్యటించారు. రుణమాఫీలో అమలులో ముందుగా లక్ష వరకు గల రుణాలను మాఫిచేసి డబ్బులను రైతుల ఖాతాల్లో జామచేయడం జరిగింది అన్నారు. ఆగస్టు 15లోపు ప్రతి రైతు పంట రుణాన్ని సిఎం రేవంత్ రెడ్డి మాఫిచేయడం జరుగుతుందని ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రుణమాఫీ అమలుకు మాట ఇచ్చిన విషయాన్ని జూపల్లి గుర్తు చేశారు. అగ్రనేత ఆశయానికి అనుగుణంగా ప్రజా ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే రైతుల శ్రేయస్సు కోసం రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.ఇప్పటికే హామీ ఇచ్చిన గ్యారంటీలలో ఉచితబస్సు. ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంచడం. గృహజ్యోతి పథకం అమలు.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజాశ్రేయస్సు కోసం పనిచేసి ప్రజా ఆశీర్వాదం పొందుతామని జూపల్లి అన్నారు. అంతకు ముందు గ్రామ కూడలిలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంత్రి. నాయకులు షిరాభిషేకం చేశారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి పెద్దపీట ప్రభుత్వ బడుల్లో మొలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం అమ్మఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరారణతో వసతుల కల్పన పనులకు శ్రీకారం చుట్టిందని మంత్రి అన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను జూపల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బదిలీ అయినా ఉపాధ్యాయుల స్థానంలో ఉపాధ్యాయులు వచ్చేవరకు బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయవద్దని ఎంఈఒ లక్ష్మణ్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు. అనంతరం ఎన్ని తరగతులకు ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారో మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకరమైన వతావరణంలో విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చెప్పటిందని జూపల్లి అన్నారు. అనంతరం మహిళా సంఘాల మహిళలతో మాట్లాడిన మంత్రి గ్రామానికి 50ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సినీయర్ నాయకులు పందెం విజయభాస్కర్ రెడ్డి. మాజీ ఎంపిటిసి వెంకటేష్. నారాయణరెడ్డి. రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య. ఎస్. రవీందర్ రెడ్డి. గంగిరెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య. చిన్నారెడ్డి. బాలిరెడ్డి. రఘునాథ్రెడ్డి. ధనుంజయుడు. భాస్వరాజ్ గౌడ్.గోపి. బాలపీర్.కావలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమి సాధించారని సంబురాలు చేసుకుంటున్నారు..?

### - రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా
### - రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా
### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఆరు గ్యారెంటీలు హామీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఆదమరిచినందుకా.!, రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసినందుకా! కాంగ్రెస్ నేతల సంబురాలు చేసుకోవడం హాస్యాస్పందమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఏమి సాధించారని ప్రశ్నించారు. రబీ, ఖరీఫ్ సిజన్ లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము దారి మళ్లించి రుణమాఫీలో కోత పెట్టి రైతులందరిని మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వృద్ధులకు పెన్షన్లు, రూ 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500, వరికి రూ 500 బోనస్ మరియు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అర్హులైన వారికి అమలు పరచకుండా ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పలు గ్యారెంటీలు హామీలకే పరిమితం చేసి అటకెక్కించి అర్హులైన రైతులకు రుణమాఫీ జమ చేయకుండా అన్నదాతలను గోస పెట్టారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రైతు సంబురాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామా తెరలేయపారని ఆరోపించారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులకు ఆగష్టు 15 వరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, నారాయణ బట్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డిఈఓ రవీందర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతి ఘనపూర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థుల యొక్క ప్రతిభాపాటాలను పరిశీలించినారు. ఐఎఫ్పి ప్యానెల్స్ ద్వారా అన్ని పాఠశాలలో విద్యాబోధన జరగాలని సూచించినారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. తదుపరి ఉపాధ్యాయ బృంద సమావేశం ను నిర్వహించి, ఉపాధ్యాయులు పాఠశాల సమయం కంటే ముందు కనీసం 10 నిమిషాల ముందే రావాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వాలని, వన మహోత్సవం నిర్వహించి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సూపర్డెంట్ శంభూ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది అబ్దుల్ హక్ లు పాల్గోన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**

**హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల**

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**